మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

సెప్టెంబర్, 2023 సంపుటి 13 , సంచిక 4

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc





జి 20 - ఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం 3వ పేజీలో...



శాన్‌ఫ్రాన్సిస్కో నూతన కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియాగా డాక్టర్ శ్రీకర్ కె రెడ్డి 7వ పేజీలో...



చంద్రబాబుకు 14 రోజుల రిమాండ్ 4వ పేజీలో...



బాక్సాఫీస్ హీరో ఎవరో? 13వ పేజీలో...



కేటీఆర్ దుబాయ్ పర్యటనలో తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ 7వ పేజీలో...


ASBL
LOFT
THE KEY
TO ENVY
LAUNCHING IN
FINANCIAL DISTRICT, HYDERABAD
STARTING AT
₹ 1.57 CR
EXCLUSIVE 3BHKs
1695 SQ.FT.
& 1870 SQ.FT.
# Future Ready
Co-working Spaces
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761

# జీ21...ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం




ఇప్పటి వరకు జీ20. ఇక నుంచి జీ21. భారత్ అధ్యక్షతన దేశ రాజధాని న్యూఢిల్లీలోని 'భారత మండపం' ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జీ20 శిఖరాగ్ర సదస్సులో ప్రత్యేక ఆహ్వానిత సంస్థగా ఉన్న ఆఫ్రికన్ యూనియన్ శాశ్వత సభ్యత్వాన్ని పొందింది. ఇప్పటి వరకు జీ20లో 19 దేశాలతో పాటు యురోపియన్ యూనియన్ సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. అందుకే మొత్తంగా జీ-20 అంటూ వ్యవహరిస్తూ వచ్చారు. అయితే జీ20ను విస్తరించాలన్న ఆలోచనలో భాగంగా ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారతదేశం ప్రతిపాదించింది. సభ్య దేశాలు ఇందుకు సానుకూలంగా స్పందించడంతో సదస్సు తొలి అంకంలోనే ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వాన్ని కల్పించారు.

జీ20 సదస్సు నిర్వహణలో అడుగడుగునా ఘనమైన భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించేలా జాగ్రత్తలు తీసుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. దేశాధినేతలకు స్వాగతం పలికే ప్రాంతంలో వెనుకాల కోణార్క్ ఆలయంలోని రథచక్రం పోస్టర్‌ను ఏర్పాటు చేశారు. సదస్సు జరిగే వేదిక వద్ద ప్రధానికి వెనుక వైపున 'నలంద మహావిహార' పోస్టర్ ఏర్పాటు చేశారు. సభ్యదేశాలను ఉద్దేశించి భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రారంభోపన్యాసంలో 2,500 సంవత్సరాల క్రితం నాటి ప్రాకృత పదాలను ఉదహరించారు. మొత్తంగా ఈ జీ20ను ప్రజల జీ20గా ఆయన అభివర్ణించారు. మొదట మొరాకోలో సంభవించిన భూకంపం కారణంగా ప్రభావితమైన ప్రజలకు సంతాపాన్ని ప్రకటిస్తూ.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో ప్రపంచ సమాజం మొత్తం మొరాకోకు అండగా ఉందని, తాము వారికి సాధ్యమైనంత సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామని మోదీ అన్నారు. జీ20 సదస్సు జరుగుతున్న వేదికకు కొన్ని కిలోమీటర్ల దూరంలో 2,500 సంవత్సరాల నాటి ఓ పురాతన స్తంభం ఉందని, దానిపై ప్రాకృత భాషలో చెక్కిన పదాలు హేవం లోకాస హిత్ముఖే తి, అత్ ఇయం నాతీసు హేవంలను ప్రధాని మోదీ ఉటంకించారు. మానవాళి ఎల్లప్పుడూ సంక్షేమంతో సంతోషంగా ఉండాలి అన్నదే ఆ పదాల అర్థమని ప్రధాని తెలియజేశారు.

21వ శతాబ్దం యావత్ ప్రపంచానికి సరికొత్త దిశానిర్దేశం చేసే సమయం ఆసన్నమైందని, ఇన్నాళ్లుగా ఎదుర్కొంటూ వచ్చిన సవాళ్లకు కొత్త పరిష్కారాలను సూచించాల్సిన సమయమని ప్రధాని మోదీ అన్నారు. మానవ కేంద్రీకృత విధానంతో బాధ్యతలన్నింటినీ నెరవేర్చడం ద్వారా ముందుకు

## జి 20 - ఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం


జీ-20 చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో జీ-20 శిఖరాగ్ర సదస్సు విజయవంతమైంది. ఢిల్లీ డిక్లరేషన్ సభ్యుల నుంచి నూటికి నూరు శాతం ఏకాభిప్రాయంతో ఆమోదం పొందింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ ఒక ప్రకటన చేశారు. డిక్లరేషన్ ఆమోదం పొందడాన్ని చరిత్రాత్మకం, సరికొత్త పథ నిర్దేశంగా ప్రభుత్వం వర్ణించింది. ఇదే విషయమై ప్రధాని ప్రకటన చేస్తూ మా బృందం కఠోర శ్రమ కారణంగా న్యూఢిల్లీ జీ-20 నేతల సదస్సు డిక్లరేషన్ ఏకాభిప్రాయాన్ని సాధించింది. ఈ నాయకత్వ డిక్లరేషన్‌ను స్వీకరించాల్సిందిగా నేను ప్రతిపాదిస్తున్నాను. ఈ డిక్లరేషన్ స్వీకరణను నేను ప్రకటిస్తున్నాను. ఈ సందర్భంగా దీనిని సుసాధ్యం చేయడంలో కష్టించి పనిచేసిన నా షేర్పా, మంత్రులను అభినందిస్తున్నాను" అని అన్నారు. "ఈ జీ-20 డిక్లరేషన్ ఆమోదం పొందాలనేది నా ప్రతిపాదన" అని డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నట్టుగా జీ-20 సభ్యులు వారి బల్లలు చరుస్తుండగా మోడీ అన్నారు. 38 పేరాలతో కూడిన న్యూఢిల్లీ డిక్లరేషన్ "అభివృద్ధి, భౌగోళిక-రాజకీయాలకు చెందిన అన్ని అంశాలపై 100 శాతం ఏకాభిప్రాయం" తో ఆమోదం పొందిందని జీ-20కి భారత్ షేర్పా అమితాబ్ కాంత్ తెలిపారు. మానవ కేంద్రీకృత ప్రపంచీకరణ చరిత్రలో నేటి ఘట్టం సువర్ణాక్షరాలతో లిఖితమవుతుంది. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారత్ జీ-20 ప్రెసిడెన్సీ ఈ లక్ష్య సాధనకు అహరహం పనిచేసింది" అని కాంత్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

- పటిష్టమైన, సుస్థిరమైన, సమతూకంతో కూడుకున్న సమ్మిళిత అభివృద్ధి
- సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు(ఎస్‌డీజీలు)పై వేగవంతమైన పురోగతి
- సుస్థిర భవిష్యత్తు కోసం పర్యావరణ పరిరక్షణకు ఒక ఒప్పందం
- 21వ శతాబ్దానికి బహుపాక్షిక సంస్థలు
- బహుపాక్షికతకు పునరుజ్జీవనం




అణ్వాయుధాల వినియోగం ఆమోదయోగ్యం కాదు - ఉక్రెయిన్ అంశంపై డిక్లరేషన్

అణ్వాయుధాల వినియోగం లేదా అణ్వాయుధాలను వినియోగిస్తామని బెదిరించడం ఆమోదయోగ్యం కాదని ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రస్తావిస్తూ న్యూఢిల్లీ నేతల డిక్లరేషన్ పేర్కొంది. రష్యాను ప్రస్తావించకుండా బాలిలో ఆమోదించిన డిక్లరేషన్‌ను ప్రస్తావించింది. యూఎన్ చార్టర్ తాలూకు ఉద్దేశ్యాలు, సూత్రాలకు లోబడి అన్ని దేశాలు వ్యవహరించాలని పేర్కొంది. ఉక్రెయిన్‌లో ఒక పరిపూర్ణమైన, సహేతుకమైన, సుస్థిరమైన శాంతికి పిలుపునిచ్చింది. "ఏదేనీ దేశం తాలూకు రాజకీయ స్వతంత్ర లేదా భూభాగ సమగ్రత, సార్వభౌమత్వానికి వ్యతిరేకంగా భూభాగ దురాక్రమణ కోసం బల ప్రయోగం లేదా బల ప్రయోగం చేస్తామనే బెదిరింపునకు దూరంగా ఉండాలి" అని సభ్యదేశాలను అప్రమత్తం చేసింది.



సాగాలని సభ్య దేశాలకు పిలుపునిచ్చారు. కొవిడ్ -19 తర్వాత ప్రపంచంలో నెలకొన్న పెద్ద సంక్షోభం పరస్పర అపనమ్మకం, విశ్వాసం లోపించడమేనని సూత్రీకరించారు. యుద్ధం ఈ విశ్వాస కొరతను మరింత పెంచిందని అన్నారు. అయితే ఎక్కడా రష్యా-ఉక్రెయిన్ దేశాల పేర్లను ప్రధాని మోదీ ప్రస్తావించకపోవడం గమనార్హం. కోవిడ్-19ను యావత్ ప్రపంచం కలసికట్టుగా ఎలా జయించిందో.. ఈ అవిశ్వాస సంక్షోభాన్ని కూడా అలాగే అధిగమించగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జీ20 అధ్యక్ష స్థానంలో భారతదేశం యావత్ ప్రపంచాన్ని ఏకతాటిపైకి రావాలని ఆహ్వానిస్తోందని, అన్నింటికంటే ముఖ్యంగా ఈ ప్రపంచవ్యాప్త అపనమ్మకాన్ని గ్లోబల్ ట్రస్ట్‌గా మార్చాలని కోరారు. "ఇది మనమందరం కలిసి నడవాల్సిన సమయం, 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే మంత్రం మనందరికీ మార్గదర్శకంగా మారుతుంది." అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

సంక్షోభం అంచున ఉన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కావచ్చు, ఉత్తర-దక్షిణ విభజన కావచ్చు, లేదా తూర్పు మరియు పశ్చిమాల మధ్య దూరం, ఆహారం, ఇంధనం, ఎరువుల నిర్వహణ లేదా ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ లేదా ఆరోగ్యం, శక్తి, నీటి వనరుల భద్రత వంటి సవాళ్లకు వర్తమానంలో మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాలకు కూడా ఖచ్చితమైన పరిష్కారాలు సూచించే దిశగా అడుగులు వేయాలని నరేంద్ర మోదీ అన్నారు. 'సబ్ కా సాథ్' స్ఫూర్తికి ప్రతీకగా భారత్ చేపట్టిన జీ-20 సదస్సు దేశంలోనూ, దేశం వెలుపలా చేరికకు చిహ్నంగా మారిందని అన్నారు. 'పీపుల్స్ జీ-20'గా మారిందని, లక్షలాది మంది భారతీయులు ఇందులో నిమగ్నమయ్యారని తెలిపారు.

దేశవ్యాప్తంగా 60కి పైగా నగరాల్లో 200కు పైగా సమావేశాలు జరిగాయని వెల్లడించారు. 'సబ్ కా సాథ్' స్ఫూర్తితోనే జీ-20లో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత్ ప్రతిపాదించిందని మోదీ అన్నారు. ఈ ప్రతిపాదనతో అందరూ ఏకీభవిస్తారని తాను నమ్ముతున్నట్లు ఆయన ప్రకటించారు. అందరి సమ్మతితో తదుపరి కార్యక్రమం చేపట్టే ముందు, ఆఫ్రికన్ యూనియన్ ఛైర్‌పర్సన్‌ను జీ-20లో శాశ్వత సభ్యులుగా తమ స్థానంలో ఆసీనులు కావాల్సిందిగా మోదీ ఆహ్వానించారు.

విశ్వ శ్రేయస్సు కోసం కలసి ముందడుగేద్దాం'

'ఒకే కుటుంబం' స్ఫూర్తితో అభివృద్ధిని సుస్థిరం చేసుకుందాం. దీనిని సాంకేతికత వారధి తోడుగా నిలవనుంది. ప్రతి వర్గం, ప్రతి ప్రాంతాన్ని అనుసంధానిస్తూ సహాయ వ్యవస్థను నిర్మించుకుందాం. అప్పుడే గణనీయమైన మార్పు.

# చంద్రబాబుకు 14 రోజుల రిమాండ్



స్కిల్ డెవలప్‌మెంట్ సీఐడీ నమోదు చేసిన కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజయవాడలోని అనిశా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆదివారం ఉదయం 8:15 నుంచి మధ్యాహ్నం 2.45 గంటల వరకు సుదీర్ఘంగా జరిగిన వాదనల అనంతరం చంద్రబాబుకు ఈ నెల 22 వరకు రిమాండ్ విధిస్తూ అనిశా కోర్టు న్యాయాధికారి హిమబిందు ఉత్తర్వులు జారీ చేశారు. తీవ్ర ఉత్కంఠభరిత వాతావరణంలో సాయంత్రం 6:45 గంటల సమయంలో న్యాయాధికారి ఉత్తర్వులు వెలువడ్డాయి. అనంతరం పోలీసులు చంద్రబాబును రోడ్డు మార్గంలో రాజమహేంద్రవరం తీసుకెళ్లి అర్ధరాత్రి 1:16 గంటలకు కేంద్ర కారాగారానికి తరలించారు.


ఈ కేసులో విచారణ మొదలవగానే న్యాయాధికారి హిమబిందు అనుమతితో చంద్రబాబు మొదట తన వాదన వినిపించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటులో తాను ఎలాంటి తప్పూ చేయలేదని, తన అరెస్టు రాజకీయ ప్రేరేపితమని, వైసీపీ ప్రభుత్వం కక్షగట్టి తనను కేసులో ఇరికించిందని ఆయన వివరించారు. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సీఐడీ తరపున రాష్ట్ర ప్రభుత్వ అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. సీఐడీ కస్టడీలో ఉన్న చంద్రబాబు ఉదయం 7:49కి కోర్టుకు తీసుకొచ్చారు. కోర్టుహాలు కిక్కిరిసి ఉండటంతో తన ఛాంబర్‌లోనే విచారిద్దామని న్యాయాధికారి సూచించారు.

ఓపెన్ కోర్టులోనే విచారించాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. విచారణ ప్రక్రియ సాఫీగా సాగాలంటే కేసుకు సంబంధించినవాళ్లే హాల్లో ఉండి, మిగతావారంతా బయటకు వెళ్లిపోవాలని ఆమె ఆదేశించారు. ఉదయం 8:15 గంటలకు విచారణ మొదలైంది. మొదటి సుమారు 20 నిమిషాల పాటు చంద్రబాబు తన వాదన వినిపించారు. అప్పుడు తప్ప ఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు కొనసాగినంత సేపు కోర్టులో హాల్లో కూర్చుని ఉన్నారు. ఉదయం 1:30 గంటలకు స్వల్ప విరామం ఇచ్చారు. మళ్లీ 12:40 వరకు వాదనలు కొనసాగాయి. భోజన విరామం అనంతరం 1:45కి మళ్లీ వాదనలు ప్రారంభించి, 2:34కి ముగించారు. తీవ్రమైన ఉత్కంఠ నడుమ సాయంత్రానికి చంద్రబాబుకు రిమాండు విధిస్తూ కోర్టు ఉత్తర్వులు వెలువడటంతో ఆయనను రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలించారు.

చంద్రబాబు నాయుడు కి జైలు లో అన్ని వసతులు కలిగి ఉన్న ప్రత్యేక గదితో పాటు ఇంటి భోజనం ఏర్పాట్లు చేయాలని కోర్టు ఆదేసించింది.



# అరెస్ట్ కు నిరసనగా లండన్ లో టీడీపీ ఎన్ఆర్ఐల నిరసన



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా లండన్‌లో టీడీపీ ఎన్ఆర్ఐలు నిరసన వ్యక్తం చేశారు. జగన్ ప్రస్తుతం లండన్‌లో బస చేసిన ప్రాంతానికి సమీపంలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. మంచోడు జైల్లో పిచ్చోడు లండన్ లో అక్రమ అరెస్ట్‌ను ఖండిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడదాం  సైకో పోవాలి.. బాబు రావాలి అని నినాదాలు చేసి, ప్లకార్డులు ప్రదర్శించారు.  ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో స్వాతిరెడ్డి, ఇతర కార్యకర్తలు నిరసన తెలిపారు. బ్రిటన్‌లోని ఎన్ఆర్ఐల ఆధ్వర్యంలో పార్లమెంటు ఎదుట ఉన్న గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలిపారు. చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికమన్నారు.



# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి ఆస్ట్రేలియా నిరసన ప్రదర్శన

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో ప్రవాసాంధ్రులు సిడ్నీ నగరంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. తెలుగుదేశం ఆస్ట్రేలియా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ అక్రమ కేసులు, అరెస్టులతో తమ నాయకుడిని, పార్టీ కార్యకర్తలను భయపెట్టలేరని తెలిపారు. దీనికి తగిన సమాధానం రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా చెప్పేందుకు  ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధే ధ్యేయంగా చంద్రబాబు 45 ఏళ్ల పాటు మచ్చలేని రాజకీయ జీవితాన్ని గడిపారని తెలిపారు. టీడీపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి సీఎం జగన్ మోహన్ రెడ్డి తన అధికారాన్ని అడ్డు పెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలకోట్ల అవినీతి కేసుల్లో ఏ1 నిందితుడిగా ఉన్న జగన్ అందరూ తనలాంటి వారే అన్న భ్రమల్లో ఉన్నారని ఎద్దేవా చేశారు.



చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం జాక్సన్ విల్లే నగరంలో ప్రవాసాంధ్రుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.




చంద్రబాబు అరెస్ట్ కండిస్తూ డెట్రాయిట్ లో నిరసన ప్రదర్శన

# చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ.. వాషింగ్టన్ డీసీలో  ఎన్ఆర్ఐ ల ధర్నా



ముఖ్యమంత్రిగా, జాతీయ నేతగా, దార్శనికుడిగా పేరు గడించిన నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్ట్ చేయటం పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాయటమేనని ప్రవాస భారతీయులు ఖండించారు. ఆంధ్ర రాష్ట్ర వ్యాప్త బంద్‌కు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన చేసారు. అమెరికా రాజధాని వాషింగ్టన్ డీ.సీ పరిధిలో సతీష్ వేమన ఆధ్వర్యంలో జరిగిన ఈ కొవ్వొత్తి రాలీలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాస భారతీయులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రస్తుత రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, అవలంబిస్తున్న కక్ష పూరిత విధానాలను నిర్ద్వంద్వంగా ఖండించారు.

సతీష్ వేమన మాట్లాడుతూ 73 ఏళ్ళ వయసులో కూడా టీడీపీ అధినేత చంద్రబాబు తనపై వచ్చిన ఆరోపణలకు, ఒక సామాన్య పౌరునిగా పోలీసు వ్యవస్థకు సహకరించి, చట్టాలను గౌరవిస్తూ న్యాయస్థానం సాక్షిగా తన పోరాటాన్ని కొనసాగిస్తున్నారని కొనియాడారు. నిజానిజాలు త్వరలోనే తేలుతాయని, రాష్ట్ర ప్రజలు చంద్రబాబుతోనే ఎల్లప్పుడూ ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుశాంత్ మన్నే, నెహ్రూ, పుల్లారెడ్డి, రమేష్ గుత్తా, మాల్యాద్రి, భాను వలేటి, సామంత్, మురళి, వినీల్, జాఫర్, అమ్మిరాజు, కాంతయ్య, సురేష్, సత్యనారాయణ, బసవరావు, యుగంధర్, మాధవరావు పాల్గొన్నారు.




# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా... ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఎన్నారై టీడీపీ విభాగం ఆందోళనకు దిగింది. గల్ఫ్ దేశాలైన కువైట్, ఖతార్, ఓమన్, దుబాయి, సౌదీ, బహరైన్‌లోని ఎన్నారై టీడీపీ నేతలు, కార్యకర్తలు, నారా, నందమూరి అభిమానులు నిరాహార దీక్షలకు దిగారు. సరైన కారణం లేకుండా అర్ధరాత్రి చంద్రబాబును అరెస్టు చేయడం వైసీపీ ప్రభుత్వ పతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:13 September: 2023 Issue: 4

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44




# వర్జీనియాలో 'ఆటా' 5కె వాక్/రన్

అమెరికా తెలుగు సంఘం (ఆటా) వర్జీనియాలో ఆగస్ట్ 20వ తేది ఆదివారం రోజున ఆష్ బర్న్ నగరంలో "ఆటా" 5కె వాక్/రన్ ఫిట్ నెస్ ఛాలెంజ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షులు జయంత్ చల్లా మరియు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుధీర్ బండారు మాట్లాడుతూ, అందరు ప్రతి దినం ఒక గంట పాటు వాక్ లేదా రన్నింగ్ కి కెటాయించి ఆరోగ్యముగ ఉండాలని కోరారు మరియు ఈ ఫిట్ నెస్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని అవగాహన పరచిన శ్రీని మల్లపురం, ఆటా ఫిట్ నెస్ ఛాలెంజ్ కో-ఆర్డినేటర్ షీతల్ బొబ్బ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆటా సంస్థ చేస్తున్నసేవా సహాయ కార్యక్రమాలను వివరించారు.

ఈ ఫిట్ నెస్ ఛాలెంజ్ కార్యక్రమం విజయవంతంగా దిగ్విజయం కావడానికి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మరియు ఈ కార్యక్రమం దిగ్విజయం కావడానికి ట్రస్ట్ బోర్ద్ సభ్యులు సుధీర్ బండారు ,రవి చల్లా(కార్పోరేట్ స్పాన్సర్షిప్-ఛైర్), రీజనల్ కో-ఆర్డినేటర్ హనిమి వేమిరెడ్డి , అమర్ పాశ్య, హర్ష భరెంకబై మరియు మల్ల కాల్వ ,షీతల్ బొబ్బ (సోషల్ మీడియ కమిటి చైర్), రాము ముంద్రాతి (మీడియా కమిటీ చైర్), అమర్ బొజ్జ, సునీల్ కుడికల, ప్రవీణ్ దాసరి (పబ్లిసిటి కమిటి చైర్) మీడియ కవరేజ్ ఈశ్వర్ బండ సహకరించారు.

# విజయవంతంగా ముగిసిన బండి సంజయ్ అమెరికా పర్యటన



భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అమెరికా పర్యటన ముగిసింది. ఈనెల 1న అమెరికా వెళ్లిన బండి సంజయ్ గత 10 రోజులుగా యూఎస్ లోని వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రవాస భారతీయులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమయ్యారు. సెప్టెంబర్ 2,3 తేదీల్లో అట్లాంటా జార్జియాలో, 4న నార్త్ కరోలినాలోని చార్లెట్ ఎన్సీ, 5న రాలై, 6న వాషింగ్టన్ డీసీ, 7న న్యూయార్క్, 8న న్యూజెర్సీ, 9న డల్లాస్ లో, 10న ఫ్రిస్కో టెక్సాస్ ప్రాంతాల్లో పర్యటించిన బండి సంజయ్ ఎక్కడికి వెళ్లినా ఎన్నారైలు ముఖ్యంగా తెలుగు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలతో అపూర్వ స్వాగతం పలికారు. బండి సంజయ్ వస్తున్నారని తెలిసి బైక్, కార్ల ర్యాలీలు నిర్వహిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. మరోవైపు బండి సంజయ్ వెళ్లిన ప్రతిచోట ఎన్నారైలు చూపుతున్న అభిమానానికి ధన్యవాదాలు చెబుతూనే ప్రధానంగా నాలుగు అంశాలను ప్రస్తావించారు. భారత సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనాన్ని చాటిపెట్టారు. అట్లాగే ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో భారత్ సాధించిన విజయాలను, ప్రజల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అన్నిరంగాల్లో భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ గా మారాలంటే మళ్లీ మోదీ రావాల్సిన అవసరాన్ని పదేపదే నొక్కి చెప్పారు. మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేసేందుకు ఎన్నారైల సహకారం కావాలంటూ అభ్యర్థించారు.







## అమెరికాలో ఘనంగా ఆప్త 15వ వార్షికోత్సవ వేడుకలు




అమెరికాలోని అట్లాంటాలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్త) 15 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి .అట్లాంటాలోని గ్యాస్ సౌత్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు ఈ సంబురాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కర్టన్ రైజర్‌తో ప్రారంభమైన ఈ వేడుకలకు దేశ, విదేశాల నుంచి తెలుగు రాజకీయ నాయకులు, సినీ తారలు, పారిశ్రామికవేత్తలు తరలివచ్చారు.గాయకుడు రఘు కుంచె తన సంగీత విభావరితో ప్రేక్షకులని ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా ప్రధాన దాతలు సుబ్బు కోట, విజయ్ గుడిసెవా , ఉదయభాస్కర్ కొట్టే, శ్రీని బయిరెడ్డి, రావు రెమ్మల, రాజేష్ కళ్లేపల్లి, సూర్య, సత్య తోట తదితురులను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, బీజేపీ ఎంపీ బండి సంజయ్, పసుపులేటి హరి ప్రసాద్, రామ్ బంద్రెడ్డి, కళ్యాణ్ దిలీప్ సుంకర, ప్రముఖ సంగీత దర్శకులు కోటి, సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్, హీరో సాయి ధరమ్ తేజ్, హీరోయిన్ సమంత పాల్గొన్నారు.





## కేటీఆర్ దుబాయ్ పర్యటనలో తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

దుబాయ్ పర్యటనలో భాగంగా ప్రపంచ దిగ్గజ కంపెనీ బృందాలతో మంత్రి సమావేశమయ్యారు. దీని ఫలితంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆయా సంస్థలు ముందుకు వచ్చాయి.

– అగ్నిమాపక సామాగ్రి తయారీలో ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన యూఏఈ దిగ్గజ సంస్థ నాఫ్కో కంపెనీ తెలంగాణలో తయారీ ప్లాంట్ ఏర్పాటు కోసం 700 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది.

ప్రముఖ లులూ గ్రూప్ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనున్నట్లు ప్రకటించింది. సిరిసిల్ల జిల్లాలో రానున్న ఆక్వా క్లస్టర్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థ ముందుకు వచ్చింది. ప్రపంచ దిగ్గజ పోర్టు ఆపరేటర్ డీపీ వరల్డ్ కూడా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. సుమారు రూ. 215 కోట్లు పెట్టుబడితో తన కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ఆ సంస్థ తెలిపింది.

ఇప్పటికే బంగారం రిఫైనరీ రంగంలో తెలంగాణలో పెట్టుబడి పెట్టిన మలబార్ గ్రూప్ తాజాగా రాష్ట్రంలో ఫర్నిచర్ తయారీ ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం 125 కోట్లను పెట్టుబడిగా పెడుతున్నట్లు సంస్థ తెలియజేసింది.

## శాన్‌ఫ్రాన్సిస్కో నూతన కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియాగా డాక్టర్ శ్రీకర్ కె రెడ్డి

ఇండియాలో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్‌లో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీకర్ కె రెడ్డి శాన్ ఫ్రాన్సి స్కోలో కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియాగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఐటీ, కామర్స్, స్థానిక ఎన్నారైల సమస్యలు తదితర అంశాలపై దృష్టి పెడతానని అన్నారు. ప్రవాస భారతీయులందరితో సత్సంబం ధాలు నెరిపేందుకు ప్రయత్నిస్తానని అన్నారు.

ఏఐఏ ఆధ్వర్యంలో

శాన్ ఫ్రాన్సిస్కో నూతన కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ శ్రీకర్ రెడ్డి కొప్పులకు 'అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్' (ఏఐఏ) ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. బే ఏరియాకు చెందిన విజయ ఆసూరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 36 స్థానిక భారతీయ ఆర్గనైజేషన్ సభ్యులు విచ్చేసి శ్రీకర్ రెడ్డిని అభినందించారు. మిల్ పిటాస్, శాన్ హొసె, ఫ్రీమాంట్ నగరాలకు చెందిన మేయర్లు, ప్రజా ప్రతినిధులు, భారతీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య డాక్టర్ శ్రీకర్ రెడ్డి, ఆయన సతీమణి ప్రతిమను ఘనంగా సన్మానించారు. తన పట్ల ఇంతటి అభిమానం చూపిస్తున్న ఇండియా, తెలుగు ప్రజలకు డాక్టర్ శ్రీకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, భారత్ మధ్య మరింత మెరుగైన





ద్వైపాక్షిక సంబంధాల కోసం పాటుపడతానని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రముఖులు జయరామ్ కోమటి, రాజ్ బానోత్, జీవన్ జుక్షితో ఈ కార్యక్రమానికి హాజర య్యారు. డాక్టర్ అకున్ సభర్వాల్, కాన్సుల్ అధికారులు పాల్గొన్నారు.

# 'తానా' ఆదరణ కింద.. మహిళలకు 100 కుట్టు మిషన్లు పంపిణీ..!





తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ద్వారా తెలుగురాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని 'తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి' వెల్లడించారు. విజయవాడలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేస్తున్న సేవలకు తోడుగా తానా తరపున కూడా సేవాసహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. గురువారం సాయంత్రం బెంజిసర్కిల్ సమీపంలోని ఎస్.వి.ఎస్ కళ్యాణమండపంలో పుట్టగుంట వీరభద్రరావు జయంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు 'తానా ఫౌండేషన్ ట్రస్టీ పుట్టగుంట సురేష్' ఆర్థికసహాయంతో 100 మంది మహిళలకు 100 కుట్టు మిషన్లను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే రాఖీ పండుగను పురస్కరించుకుని గద్దె రామ్మోహన్ తన సొంత నిధులతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా 'శశికాంత్ వల్లేపల్లి' మాట్లాడుతూ తెలుగురాష్ట్రాలోని ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రతి ఏడాది కూడా ఐ-క్యాంపులు, మెడికల్ క్యాంపులతో పాటు రవి సామినేని సహకారంతో ఆదరణ ద్వారా అనేక మందికి ట్రై సైకిల్స్‌ను అందజేసినట్లు తెలిపారు. విజయవాడలో గద్దె రామ్మోహన్ వేలాది మందికి సేవా కార్యక్రమాలను చేస్తున్నారని, ఆయన సేవలకు తోడ్పాటు అందించేందుకు 'పుట్టగుంట సురేష్' రూ.6 లక్షల 50 వేలతో కుట్టు మిషన్లు అందజేశారన్నారు.

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు వారికి స్వయం ఉపాధి చేసుకునేందుకు 'తానా' ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. జన్మభూమికి సేవ చేయాలనే మంచి ఉద్దేశ్యంతో 'తానా' పనిచేస్తోందన్నారు. 'తానా' వారు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక మంది పేదలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, అలాగే వైద్య ఖర్చులు అందిస్తున్నారని ప్రశంసించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 'పుట్టగుంట వీరభద్రరావు' జ్ఞాపకార్థం ఇంత పెద్దఎత్తున కుట్టుమిషన్లు అందజేసిన 'పుట్టగుంట సురేష్' కు 'తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్'కు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, పుట్టగుంట రమేష్, చెన్నుపాటి కాంతిశ్రీ గాంధీ, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయిబాబు, రాయి రంగమ్మ, నందిపాటి దేవానంద్, ఎం.దేవేంద్ర, రత్నం రమేష్, చిప్పాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 35 మంది పేద విద్యార్థులకు తానా ఉపకార వేతనాలు పంపిణీ




విద్యలో ప్రతిభ కనబరుస్తున్న 35 మంది పేద విద్యార్థులకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఉపకార వేతనాలు అందించింది. హైటెక్‌సిటీలోని క్యూహబ్‌లో తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, కోఆర్డినేటర్ శ్రీకాంత్ పోలవరపు, బీఆర్ఎస్ నేత రాహుల్ రావు, తదితరులు పాల్గొన్నారు. ప్రతిభగల పేద విద్యార్థులకు ప్రోత్సహించాలన్న లక్ష్యంగా 'చేయూత' పేరుతో ప్రతి ఏటా ఉపకారవేతనాలు అందిస్తున్నామని శశికాంత్ వల్లేపల్లి పేర్కొన్నారు. ఉపకారవేతనాలు అందుకున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకుని విజయం సాధించాలని ఆకాంక్షించారు. సమాజహిత కార్యక్రమాల్లో తానా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తానా అధ్యక్షుడు నిరంజన్ అన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోని అనేకమంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంతోపాటు అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.



## శాన్‌ఫ్రాన్సిస్కో నూతన కాన్సులేట్ జనరల్‌ని అభినందించిన 'ఆటా' ఉపాధ్యక్షులు

అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ఉపాధ్యక్షులు జయంత్ చల్లా, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రిండ సామ, కమ్యునిటి లీడర్ వినోద్ నాగి అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నూతన కాన్సులేట్ జనరల్‌గా నియమితులైన డాక్టర్ శ్రీకర్ కె రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఆటా ఉపాధ్యక్షులు జయంత్ చల్లా సంస్థ సేవా కార్యక్రమాలు, డిసెంబర్‌లో జరిగే ఆటా వేడుకలు వివరించారు. అలాగే వచ్చే ఏడాది జూన్‌లో జరిగే ఆటా 18వ కన్వెన్షన్ అండ్ యూత్ కాన్ఫరెన్స్ జార్జియా వరల్డ్ కాంగ్రెస్ సెంటర్, అట్లాంటాకు ఆహ్వానించారు.

# సాయిదత్త పీఠం ఆధ్వర్యంలో బ్యాక్ టూ స్కూల్ డ్రైవ్‌కి మంచి స్పందన

అమెరికాలో హిందు ఆధ్యాత్మిక వైభవాన్ని కొనసాగిస్తున్న న్యూజెర్సీ సాయి దత్త పీఠం సాటి మనిషి సాయపడాలనే సాయితత్వంతో పని చేస్తోంది%జూ%. ఈ క్రమంలోనే ప్రతి యేటా నిర్వహించే బ్యాక్ టూ స్కూల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా నిర్వహించింది. గత తొమ్మిది సంవత్సరాలుగా న్యూజెర్సీ సాయి దత్త పీఠం బ్యాక్ టూ స్కూల్ డ్రైవ్ నిర్వహించింది. సాయి దత్త పీఠం , శ్రీ శివ, విష్ణు టెంపుల్ సభ్యులు నిర్వహించిన బ్యాక్ టూ స్కూల్ డ్రైవ్‌కి మంచి స్పందన లభించింది. న్యూజెర్సీ లోని సాయి దత్త పీఠం ఆ సాయి చూపిన చతుర్విధ మార్గాలను తు.చ. తప్పకుండా పాటిస్తుంది. నిత్య అన్నదానం, సత్సంగ్, వితరణ, విద్య ఈ నాలుగింటిని తన ప్రధాన బాధ్యతలుగా భావిస్తున్న సాయి దత్త పీఠం బ్యాక్ టూ స్కూల్ డ్రైవ్ ద్వారా పేద పిల్లలకు స్కూలు బ్యాగులు, పుస్తకాలు, పెన్సిళ్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని చేపట్టిందని సాయి దత్త పీఠం నిర్వాహకులు రఘు శర్మ శంకరమంచి తెలిపారు.. శ్రీధర్ గార్గ్, దిశా గార్గ్ అనే ఇద్దరు విద్యార్థులు ఈ బ్యాక్ టూ స్కూల్ డ్రైవ్ విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. స్థానిక సంఘ సేవకురాలు, సాయి దత్త పీఠం డైరెక్టర్ శుభ పాటిబండ్ల ఆధ్వర్యంలోసాయిదత్త పీఠం బ్యాక్ టూ స్కూల్ డ్రైవ్‌తో పాటు ఉచిత వైద్య శిబిరాలు, ఫుడ్ డ్రైవ్, క్లాత్ డ్రైవ్ ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించింది. సాయి దత్త పీఠం ఏ కార్యక్రమం చేపట్టిన తక్షణమే స్పందిస్తున్న ప్రతి ఒక్కరికి రఘు శర్మ శంకరమంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో పబ్లిక్ యుటిలిటీస్ కమిషనర్ ఎమిరేటస్ ఉపేంద్ర చివుకుల మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని అందరూ ఇలాంటి డ్రైవ్స్ కు తమవంతు సాయం అందించాలన్నారు. ."యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాను 'అవకాశాల భూమి' అని పిలుస్తారు ఎందుకంటే మనం మన పిల్లలకు విజయం సాధించడానికి అవకాశం ఇస్తాము మరియు ఆ అవకాశంలో ముఖ్యమైన భాగం విద్య" అందుకే యువత కు మద్దతు ఇవ్వడం అతి ముఖ్యమైన పని, "అని న్యూ జెర్సీ సెనెటర్ డిగ్నాన్ అన్నారు. ఈ సందర్భంగా శుభ పాటిపండ్ల ను




అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరింతగా విస్తరించాలన్నారు.

ఎడిసన్ టౌన్‌షిప్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సభ్యుడు బిరల్ పటేల్ మాట్లాడుతూ, సాయి దత్త పీఠం యొక్క "భారీ మొత్తంలో వచ్చిన ఈ విరాళాల ద్వారా "విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వు" నింపినందుకు ఉదార దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

పాఠశాల సరఫరా డ్రైవ్ విద్యార్థులకు తమ మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో ఇంకా సెనెటర్ కార్యాలయం నుండి గ్రెగ్, ప్రిన్సిపల్ సిండీ టుఫారో కూడా పాల్గొన్నారు.

# కమ్మ యువ సేవా సమితి, చేతనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో...




అమెరికాలోని బే ఏరియాకు చెందిన కమ్మ యువ సేవా సమితి సహకారంతో చేతనా ఫౌండేషన్ (యూఎస్ఏ) ఆధ్వర్యంలో గ్రామీణ పేద విద్యార్థినులకు రూ.22 లక్షల స్కాలర్‌షిప్‌లను అందించారు. గుంటూరులోని కమ్మ జన సేవాసమితి బాలికల హాస్టల్‌లో చదువుతున్న 150 మంది విద్యార్థినులకు రూ.15 వేలు చొప్పున అందజేశారు. భవిష్యత్తులోనూ ఇలాగే పేద విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లను అందించడమే కాకుండా వారికి కెరీర్‌పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని కేవైఎస్ఎస్ సభ్యుడు సత్య పువ్వాడ తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీలో రాణించాలంటే ఉన్నత చదువులే ఏకైక మార్గమని క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి విజయాలు సాధించవచ్చన్నారు. గుంటూరులోని స్థానిక కళాశాలల్లో ఉంటూ డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత చదువులు చదువుకుంటున్న విద్యార్థినుల ఆర్థిక కష్టాలు చూసి వారి హాస్టల్ ఖర్చులు భరించేందుకు కేవైఎస్ఎస్ సభ్యులు రావడం పట్ల కమ్మ జన సేనా సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ జనసేవా సమితి, చేతనా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# సింగపూర్ అధ్యక్షుడిగా షణ్ముగరత్నం

సింగపూర్ దేశ తొమ్మిదో అధ్యక్షుడిగా ఆర్థికవేత్త థర్మన్ షణ్ముగరత్నం ఎన్నికయ్యారు. తన సమీప ప్రత్యర్థి ఎన్జీ కోక్ సాంగ్‌పై ఆయన గెలుపొందారు. ఈ ఎన్నికల్లో షణ్ముగరత్నానికి 70.4 శాతం ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థులు కోక్ సోంగ్‌కు 15.7 శాతం, టాన్ కిన్ లియన్‌కు 13.88 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ విషయాన్ని ఆ దేశ ఎన్నికల కమిటీ ధ్రువీకరించింది. ప్రస్తుత అధ్యక్షురాలు హలిమా యాకోబ్ పదవీ కాలం సెప్టెంబర్ 13న ము-ుగియనున్నది. అనంతరం థర్మన్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆరేండ్ల పాటు ఆయన ఈ పదవిలో ఉంటారు. ఆయన పూర్వీకులు తమిళనాడుకు చెందినవారు కావడం విశేషం. ఫాదర్ ఆఫ్ పాథలజీ ఇన్ సింగపూర్‌గా పేరుగాంచిన కే షణ్ముగరత్నం థర్మన్ తండ్రి. థర్మాన్ 2001లో రాజకీయాల్లోకి వచ్చారు. పీపుల్స్ యాక్షన్ పార్టీ నుంచి రెండు దశాబ్దాలకు పైగా వివిధ మంత్రి పదవుల్లో పనిచేశారు. 2011 నుంచి 2019 మధ్య సింగపూర్ ఉప ప్రధానిగా పనిచేశారు. అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు ఈ ఏడాది జూలైలో ప్రజా, రాజకీయ పదవులకు రాజీనామా చేశారు.

# టంపాబే నాట్స్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన



అమెరికాలో భాషే రమ్యం.. సేవే గమ్యం అంటూ ముందుకు సాగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ ఫ్లోరిడాలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకి మంచి స్పందన లభించింది. భారతీయ సంప్రదాయ నృత్య రూపమైన కూచిపూడిలో ప్రావీణ్యులు ప్రఖ్యాత నృత్య కళాకారుడు కళారత్న డా.కె.వి.సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ నృత్యప్రద్శరన ఆందరిని ఆకట్టుకుంది. 30 మంది కూచిపూడి విద్యార్థులతో కూడిన కె.వి.సత్యనారాయణ రూపొందించిన ఈ నృత్య రూపకం ఆద్యంతం కన్నులపండువగా సాగింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయల పట్ల అంకితభావంతో కూచిపూడిపై మమకారంతో కూచిపూడి నృత్యాన్ని నేర్చుకుని విద్యార్థులు దానిని వేదికపై ప్రదర్శించిన ఔరా అనిపించింది. డాక్టర్ కె.వి. సత్యనారాయణ నృత్య దర్శకత్వంలో విద్యార్థులు అద్భుతమైన కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి అందరిని పరవశింపచేశారు.

ఈ ప్రదర్శన ఈ యువ నృత్యకారుల ప్రతిభను ఆవిష్కరించడమే కాకుండా కూచిపూడి కళను పరిరక్షించడంలో, ప్రోత్సహించడంలో డా.కె.వి.సత్యనారాయణ యొక్క తిరుగులేని నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. నాట్స్ కుటుంబసభ్యులు తమ పిల్లలతో కలిసి చేసిన ఈ వర్క్‌షాప్ పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో టంపాబే నాట్స్ టీమ్ లో పని చేసిన ప్రతి ఒక్కరికి డా.కె.వి.సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నృత్య ప్రదర్శనను విజయవంతం చేయడానికి ముందుగా కె.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ విద్యార్థులకు ఎంతగానో దోహదపడింది. నాట్స్ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ శాలువాతో డా.కె.వి.సత్యనారాయణను సత్కరించారు. టంపాబే నాట్స్ టీమ్ సంధ్య కాంద్రు మాధురి గుడ్లను, లలిత అచ్చి సబ్రీనా మాడభూషిని శాలువాలతో సత్కరించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మాధురి గుడ్ల, సబ్రీనా మాడభూషి కీలకపాత్ర పోషించారు. ఆడియో, లైటింగ్ కోసం శైలేంద్ర, వీడియో, ఛాయాగ్రహణం కోసం సుధీర్ మిక్కిలినేనిలు పనిచేశారు. సురేష్ బొజ్జా, శిరీషా దొడ్డపనేని టంపాబే నాట్స్ సభ్యులు సుమంత్ రామినేని, విజయ్ కట్ట, సుధాకర్ మున్నగి, రాజేష్ కాంద్రు తదితరులు ఈ నృత్యప్రదర్శన నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.

**వర్క్‌షాప్ సభ్యుల వివరాలు.**

మాధురి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ : అను బడిగేర్, అనుక నాగబండి, అర్థి గౌరవెల్లి, అవ్యుత మండవ, దిశా అబ్బూరి, హర్షిణి జోస్యుల, మాధురి గుడ్ల, నిధి కశ్యప్, లక్ష్మీ గుత్తికొండ, మంచు కొండ, మంచు చంద్ర, అల్, రసజ్ఞ అవుల, సయాలి పాధ్యే, శారద మంగిపూడి, సుస్మిత గుడ్ల, త్రిష సాకమూరి

రాగిణి స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ : అంజలి పటేల్, నిత్య రాగిణి మాడభూషి, శివాని టాటా, పార్థ్ అయ్యంగార్ మాడభూషి, కైషా మీనన్, ఇషానా భర్, ఐశ్వర్య విక్రమ్, తనుశ్రీ గునుపతి, వైష్ణవి గంగవరపు , మానస దండ, స్వాతి మోహన్, హస్వతి వరదరాజన్, ప్రహ్లాద్ మాడభూషి.


# టంపాబేలో స్వాతంత్ర్య దినోత్సవం పరేడ్ నిర్వహించిన నాట్స్




అమెరికాలో అనేక సేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ మరో కార్యక్రమాన్ని చేపట్టింది. ఫ్లోరిడాలోని టంపాబే లో నాట్స్ విభాగం స్వాతంత్ర్య దినోత్సవం పరేడ్ నిర్వహించింది. టంపాలోని భారతీయ సాంస్కృతిక కేంద్రం(ఐసీసీ)లో నాట్స్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఆఫ్ టంపా బే చేపట్టిన ఈ స్వాతంత్ర్య దినోత్సవం పరేడ్ ఘనంగా జరిగింది. నాట్స్ సభ్యులు, స్థానికంగా ఉండే తెలుగువారు చాలా మంది కలిసి స్వాతంత్ర్య దినోత్సవం పరేడ్ విజయవంతం చేసారు. నాట్స్, ఎఫ్.ఐ.ఏ సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల స్థానిక భారతీయులు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా చిన్నారుల్లో సృజనాత్మకత పెంచే పోటీలు నిర్వహించి వారిలో కూడా ఉత్సాహాన్ని నింపారు. నాట్స్ సభ్యులతో పాటు వారి పిల్లలు కూడా ఈ పరేడ్‌లో భాగస్వాములు అయ్యారు. భారత స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం పోరాడిన యోధుల గురించి తమ పిల్లలకు తలిదండ్రులు తెలియచేశారు. నేటి తరం చిన్నారుల్లో సేవాభావాన్ని, భారత్ పట్ల ప్రేమను పెంపొందించడానికి నాట్స్, ఎఫ్.ఐ.ఎ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం పరేడ్ అమెరాకలో తెలుగు వారి ఐక్యత, భారతీయుల సమైక్యతను ప్రతిబింబించిందని నాట్స్ సేర్కొంది. నాట్స్, ఎఫ్.ఐ.ఏతో పాటు ఇతర భారతీయ సంస్థలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.

నాట్స్ చేపట్టిన స్వాతంత్ర్య దినోత్సవం పరేడ్ విజయవంతం చేయడానికి రాజేష్ కాంద్రు,సుధాకర్ మున్నంగి, భాను ధూళిపాళ్ల, భాస్కర్ సోమంచి తదితరులు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నాట్స్ మాజీ ఛైర్మన్ , నాట్స్ సంబరాలు 2025 కన్వీనర్ శ్రీనివాస్ గుత్తికొండ, నాట్స్ బోర్డు గౌరవ సభ్యులు డా. కొత్త శేఖరం, నాట్స్ బోర్డు వైస్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ బోర్డు డైరెక్టర్ శ్రీనివాస్ మల్లాది, నాట్స్ కార్య నిర్వాహక కమిటీ వైస్ ప్రెసిడెంట్(ఫైనాన్స్/మార్కెటింగ్), భాను ధూళిపాళ్ల, ప్రోగ్రామ్ నేషనల్ కో ఆర్డినేటర్ రాజేష్ కాంద్రు, జాయింట్ ట్రెజరర్ సుధీర్ మిక్కిలినేని, సలహా కమిటీ సభ్యులు ప్రసాద్ ఆరికట్ల, సురేష్ బుజ్జా, చాప్టర్ కోఆర్డినేటర్ సుమంత్ రామినేని, జాయింట్ కో ఆర్డినేటర్ విజయ్ కట్ట, కోర్ టీమ్ కమిటీ అధ్యక్షులు నవీన్ మేడికొండ, హరి మండవ, భార్గవ్ మాధవరెడ్డి, భాస్కర్ సోమంచి విజయవంతం చేసిన టంపాబే నాట్స్ విభాగాన్ని నాట్స్ ఛైర్ విమెన్ అరుణగంటి ప్రత్యేకంగా అభినందించారు.మన స్వాతంత్ర్య వీరుల త్యాగాలను గుర్తు చేసేలా టంపాబే విభాగం స్వాతంత్ర్య దినోత్సవం పరేడ్ నిర్వహించిందని నాట్స్ అధ్యక్షుడు బాపు నూతి టంపాబే నాయకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన, సెక్రటరీ రంజిత్ చాగంటి, ఎగ్జిక్యూటివ్ మీడియా సెక్రటరీ మురళి మేడిచెర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# నవరసాల నటసామ్రాట్ విజయవంతం




'వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా', 'వంశీ ఇంటర్నేషనల్', 'శ్రీ సాంస్కృతిక కళాసారథి– సింగపూర్' సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో "నవరసాల నటసామ్రాట్" (అక్కినేని నటనా వైదుష్యం) అనే విలక్షణ కార్యక్రమం అంతర్జాల మాధ్యమం వేదికగా ఆదివారం ఘనంగా జరిగింది. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మ విభూషణ్, నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా అమెరికా, సింగపూర్, మలేసియా, ఆస్ట్రేలియా, ఖతార్, ఒమన్, భారత్ నుంచి 50మంది ప్రఖ్యాత రచయితలు/రచయిత్రులు పాల్గొని, ఆణిముత్యాలైన 50 సినిమాల్లోని అక్కినేని నటనావైదుష్యంపై విశ్లేషణాత్మక ప్రసంగాలు చేశారు. నిర్వాహక సంస్థల అధ్యక్షులు డా. వంగూరి చిట్టెన్ రాజు, డా. వంశీ రామరాజు, కవుటూరు రత్నకుమార్, ప్రముఖ సినీ కవి భువనచంద్ర తమ సందేశాలు అందించగా.. కార్యక్రమ ప్రధాన సమన్వయకర్త రాధిక మంగిపూడి సభానిర్వహణ గావించారు. ప్రముఖ అవధాని డా. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, రచయిత్రులు కె.వి కృష్ణకుమారి, గంటి భానుమతి, డా. తెన్నేటి సుధాదేవి, తిరునగరి దేవకీ దేవి, గాయని సురేఖ మూర్తి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డా. టి. గౌరీశంకర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డా. సూర్య ధనంజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించగా, "మనం" సినిమా మాటల రచయిత, సినీ నటుడు హర్షవర్ధన్ ఆ చిత్రంపై విశ్లేషణ వ్యాసం అందించారని నిర్వాహకులు డా. వంశీ రామరాజు తెలిపారు.

# ఖతార్‌లో వైభవంగా గురుపూజోత్సవ వేడుకలు




ఉపాధ్యాయుల అమూల్యమైన కృషిని గౌరవిస్తూ ఆంధ్ర కళా వేదిక – ఖతార్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీసీ ముంబై హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఖతార్‌లోని భారత రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో ఉన్న ఇండియన్ కల్చరల్ సెంటర్ అధ్యక్షులు ఏపీ మణికంఠన్, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్య హెబ్బాగులు, జనరల్ సెక్రటరీ మోహన్, హెడ్ అఫ్ ఇన్ హౌస్ యాక్టివిటీస్ సత్యనారాయణ మలిరెడ్డితోపాటు తెలుగు ప్రముఖులు కేఎస్ ప్రసాద్, ఇంద్రగంటి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆంధ్ర కళా వేదిక అధ్యక్షుడు వెంకప్ప భాగవతుల మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దేందుకు తమ జీవితాలను అంకితం చేసిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుంటూ నిర్వహించిన ఈ వేడుక ఎంతో గొప్పదని అన్నారు.



# అమెరికాలో ఘనంగా శ్రావణమాస మహోత్సవాలు

ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ఏఏఏ ఆధ్వర్యంలో అమెరికాలోని పలు నగరాల్లో శ్రావణమాస మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. అమెరికాలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు తమ తమ పండుగలను వేడుకలను వైభవంగా నిర్వహించుకుంటున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ కూడా తమ ప్రాంత వైభోగాన్ని, పండుగలను అందరితో కలిసి నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసింది. ఏఏఏ డెలావేర్ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం, కుంకుమపూజను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్యాలు, డ్యాన్స్‌లు, సంగీత విభావరులు, ఆట పాటలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రముఖ సంగీత దర్శకులు కోటి సంగీత విభావరి ప్రత్యేక ఆకర్షణ నిలిచింది.

# లండన్‌లో ఆకట్టుకున్న తెలంగాణ ప్రత్యేక స్టాల్




లండన్‌లో నిర్వహించిన భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ వాసులు ఏర్పాటు చేసిన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల లోగో, స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లండన్ లోని భారత హై కమిషన్, భారత దేశానికి చెందిన వివిధ రాష్ట్రాల ప్రవాస సంఘాలతో సంయుక్తంగా నిర్వహించిన ఇండియా డే వేడుకల్లో తెలంగాణ అసోసియేషన్ అఫ్ యునైటెడ్ కింగ్‌డమ్ – టాక్ ప్రాతినిధ్యం వహించింది. భారత హై కమిషనర్ విక్రమ్. కె. దొరైస్వామి భారత జాతీయ జెండాను ఆవిష్కరించారు. టాక్ సభ్యులు అతడిని తెలంగాణ చేనేత శాలువాతో సన్మానించారు. ఈ వేడుకల్లో భాగంగా టాక్ సంస్థ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భారీ లోగో తో ఏర్పాటు చేసిన స్టాల్ ఎన్ఆర్ఐలను విశేషంగా ఆకర్షించింది. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను, చరిత్రను, భాషా, సంస్కృతి, పర్యాటక ప్రత్యేకత, అభివృద్ధి, తెలంగాణ నాయకత్వం, గత తొమ్మిది సంవత్సరాలుగా సాధించిన విజయాలు, ప్రవేశపెట్టిన పథకాలతో కూడిన సమాచారాన్ని స్టాల్ లో ప్రదర్శించి, అక్కడికి వచ్చిన అతిథులకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు, పెట్టుబడులకు అనుకూల నిర్ణయాల సమాచారాన్ని స్టాల్‌లో ఏర్పాటు చేశామని సంస్థ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల తెలిపారు. ప్రవాస తెలంగాణ వాసులు స్టాల్‌ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భారీ లోగో, టాక్ స్టాల్‌ను ఎంతో అందంగా తీర్చిదిద్దిన టాక్ ముఖ్య నాయకుడు మల్లా రెడ్డి, అశోక్ గౌడ్ , హరి నవాపేట్ , సురేష్ బుడగం, నవీన్ రెడ్డిని రత్నాకర్ ప్రశంసించారు. సందర్శకులకు వడ్డించిన హైదరాబాద్ బిర్యానీ ఎంతగానో నచ్చిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టాక్ ప్రధాన కార్యదర్శి సురేష్ బుడగం , కార్యదర్శి హరి గౌడ్ నవాపేట్ , కమ్యూనిటీ అఫైర్స్ చైర్‌పర్సన్ నవీన్ రెడ్డి , పూజ, పుష్పలత, స్వాతి, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# టిటిఎ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు విజయవంతం




తెలంగాణ అమెరికా తెలుగు సంఘం (టిటిఎ) పోర్ట్‌ల్యాండ్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజయవంతమైంది. అద్భుతమైన క్రీడాస్ఫూర్తిని మరియు ప్రతిభను ప్రదర్శించే ఉత్కంఠభరితమైన ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎన్‌సాఫ్టెక్ సిఇఒ రమణా రెడ్డి మరియు టిక్యాప్ ప్రెసిడెంట్ రాజేష్ బొట్ల గారు ప్రారంభించారు. ఈ అద్భుతమైన ఈవెంట్ విజయవంతానికి మయూర్ బండారు, రామ్ నరిశెట్టి, రవికాంత్ పైడిశెట్టి, అభిలాష్ కల్లెం, సాయి దీక్షిత్ కృషి చేశారు. ప్రతిభావంతులైన జట్లు మరియు క్రికెట్ ఔత్సాహికుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో, ఈవెంట్ అంతటా అసాధారణమైన క్రీడా నైపుణ్యం మరియు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లతో విజయవంతమైంది. అన్ని జట్లకు, ఆటగాళ్లకు, వాలంటీర్లకు మరియు మద్దతుదారులకు టిటిఎ నాయకులు, నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఛార్లెట్‌లో ఆర్ఆర్ఆర్ మీటింగ్ సక్సెస్

అమెరికా పర్యటనలో భాగంగా భారత పార్లమెంట్ సభ్యులు కనుమూరు రఘురామ కృష్ణంరాజు నార్త్ కెరొలినా రాష్ట్రం ఛార్లెట్‌లో పర్యటించినప్పుడు ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా పలువురు ఆయనతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. వర్కింగ్ డే అయినప్పటికీ దాదాపు 200 మంది ఎన్నారైలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్య అతిథి రఘు రామ కృష్ణం రాజును నాగ పంచుమర్తి ఆహ్వానించి పరిచయం చేయగ, ఠాగూర్ మల్లినేని వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలకగా, తను అందరితో కలివిడిగా మాట్లాడుతూ, కుశల ప్రశ్నలు వేస్తూ ఉత్సాహంగా కనిపించారు. అందరూ ఆసీనులవగా ఆహ్వానితులందరికీ స్వాగతం పలికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొందరు స్థానికులు సభికులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం రఘురామ కృష్ణంరాజు ని వేదిక మీదకు ఆహ్వానించగా, ఎప్పటిలానే గోదావరి వాళ్ళ స్టయిల్లో ప్రసంగించి ఆకట్టుకున్నారు. వైఎస్. జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎలా అధోగతి పాలయ్యింది, వ్యవస్థలను నిర్వీర్యం చేసిన విధానం, ఫేక్ ఉచిత తాయిలాలు, తన నియోజకవర్గం నరసాపురం వెళ్ళడానికి సృష్టిస్తున్న ఇబ్బందులు, 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన చారిత్రక అవసరం వంటి విషయాలపై కూలంకుషంగా వివరించారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటమి తప్పదని పేర్కొన్నారు. తదనంతరం అందరికీ విందు భోజనం అందించారు. చివరిగా వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, బాలాజి తాతినేని, సతీష్ నాగభైరవ, శ్రీమాన్ రావి, సురేష్ కొత్తపల్లి తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.



# దక్షిణాఫ్రికాలో తెలుగు భాషా దినోత్సవం

దక్షిణాఫ్రికాలో గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ అఫ్ సౌత్ ఆఫ్రికా, సౌత్ ఆఫ్రికా తెలుగు కమ్యూనిటీ సంయుక్తంగా నిర్వహించిన ఉత్సవాలకు తెలుగు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తెలుగు భాష ఔన్నత్యం, అవసరం తెలిసేలా వ్యాస రచన, పద్యాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. దక్షిణాఫ్రికాలో తెలుగు భాషాసాహిత్యాల అభివృద్ధికి,వ్యాప్తికి విశేష కృషి చేస్తున్న రాపోలు సీతారామరాజును సన్మానించారు. సీతారామరాజు మాట్లాడుతూ తెలుగు భాషావ్యాప్తికి తన వంతు ప్రయత్నం శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. తల్లిదండ్రులు మాతృభాష తెలుగును పిల్లలకు నేర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా అన్ని సంఘాల ప్రతినిధులు తెలుగు భాష గొప్పదనాన్ని గుర్తుచేసుకున్నారు. రాబోయే రోజుల్లో భాషాపరమైన కార్యక్రమాలు విరివిగా చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల గుమ్మడి, బందారు మురళి, నాని నిర్మల్, జయప్రకాశ్ కుప్పు రాజు, యెలిగేటి వేణుమాధవ్ , తాళ్ళూరి శ్రీనివాస్, గరిశె కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఆస్ట్రేలియాలో కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్

బీఆర్ఎస్ ఆస్ట్రేలియా శాఖ ఆధ్వర్యంలో మెల్‌బోర్న్‌లో కేసీఆర్ క్రికెట్ కప్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఆస్ట్రేలియాలో స్థిరపడిన 28 రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలతో మూడు వారాల పాటు ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా సెప్టెంబర్ 16,17వ తేదీల్లో గ్రాండ్ ఫైనల్‌ను అంగరంగ వైభవంగా జరుపుతామన్నారు . భారత్‌కు చెందిన అన్ని రాష్ట్రాల ఎన్నారైలు, వివిధ సంఘాల నాయకులు ఇందులో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై విక్టోరియా స్టేట్ కన్వీనర్ సాయిరాం ఉప్పు చేసిన పవర్ ప్రెజెంటేషన్ పలువురిని ఆకట్టుకుంది. ఈ ప్రారంభోత్సవంలో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా ముఖ్య నాయకులు సాయిరాం ఉప్పు, విశ్వామిత్ర మంత్రిప్రగడ, వినయ్ సన్నీ గౌడ్ పాల్గొన్నారు.

# దసరా సినిమాలు ఇవే..... బాక్సాఫీస్ హీరో ఎవరో?

తెలుగు సినిమారంగంలో ఉన్న సెంటిమెంట్ ప్రకారం ఉగాది, దసరా, దీపావళి, సంక్రాంతి పండుగల సమయంలో పెద్దఎత్తున సినిమాలను నిర్మాతలు విడుదల చేస్తుంటారు. అభిమానులు కూడా ఈ పండుగ వేడుకల్లో తమ హీరో లేక హీరోయిన్ నటించిన సినిమాలకోసం ఎదురు చూస్తుంటారు. మరోవైపు హీరోలు కూడా ఈ పండుగ సమయంలో బాక్సాఫీసును బద్దలు కొట్టాలని ఎదురు చూస్తుంటారు. మరి ఈ ఏడాది కూడా దసరాకు కొన్ని భారీ సినిమాలు క్యూ కడుతున్నాయి. బాలకృష్ణ, రవితేజ, విజయ్, పవర్ కల్యాణ్, కమల్ హాసన్ వంటి బడా హీరోలు దసరా రేసులో ఉన్నారు.

## భగవంత్ కేసరి

తెలుగు ప్రేక్షకులు ఆత్రుతగా ఎదురు చూస్తున్న మరో బ్లాక్‌బస్టర్ మూవీ 'భగవంత్ కేసరి'. నందమూరి బాలకృష్ణ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ కామెడీలు తెరకెక్కించడంలో అనిల్ దిట్ట. ఈ సినిమాలో బాలకృష్ణ గెటప్‌కు కూడా ఫ్యాన్స్ నుంచి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో అక్టోబర్ 19న విడుదలయ్యే ఈ చిత్రంపై అంచనాలు తారస్థాయికి చేరాయి.





## హరి హర వీరమల్లు

గమ్యం, కృష్ణం వందే జగద్గురుం, వేదం వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాధాకృష్ణ జాగర్లమూడి (క్రిష్). అతని డైరెక్షన్‌లో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. హిస్టారికల్ యాక్షన్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం కోసం పవర్ ఫ్యాన్స్ తెగ ఎదురు చూస్తున్నారు. గ్లింప్స్, పవరల్ గెటప్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చెప్పడం అతిశయోక్తి కాదు. ఈ సినిమా అక్టోబర్ 13న విడుదలకు సిద్ధం అవుతోంది.

## టైగర్ నాగేశ్వరరావు

ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అలజడి సృష్టించిన స్టువర్ట్‌పురం దొంగ టైగర్ నాగేశ్వరరావు. అతని జీవితం ఆధారంగా మాస్ హీరో రవితేజ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'టైగర్ నాగేశ్వర రావు'. వంశీ డైరెక్షన్‌లో వస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో సినిమాపై కూడా బాగా అంచనాలు పెరిగాయి. ఈ సినిమా అక్టోబర్ 20న ప్రేక్షకుల ముందుకొస్తుంది.






# లియో

ఖైదీ, విక్రమ్ వంటి సూపర్ డూపర్ హిట్స్‌తో అందరి దృష్టినీ ఆకర్షించిన తమిళ దర్శకుడు లోకేష్ కనకరాజన్. అతని డైరెక్షన్‌లో యాక్షన్ హీరో విజయ్ నటిస్తున్న వయలెంట్ థ్రిల్లర్ మూవీ 'లియో'. దసరా కానుకగా అక్టోబర్ 19న ఈ చిత్రం విడుదలయ్యేందుకు రెడీ అవుతోంది.

గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'మాస్టర్' సినిమా బ్లాక్ బస్టర్ గా నిలవడంతో లియోపై భారీ అంచనాలే ఉన్నాయి. అక్టోబర్ 19న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే చిత్ర బృందం ప్రమోషనల్ కార్యక్రమాలు మొదలు పెట్టిన సంగతి తెలిసిందే.ఇదిలా ఉంటే.. ఈ సినిమా విడుదలకు ఇంకా 40 రోజులకు పైగా సమయం ఉండగానే ఈ చిత్ర అడ్వాన్స్ బుకింగ్స్‌ను యూకేలో ఓపెన్ చేశారు. కేవలం 24 గంటల్లోనే 10 వేలకు పైగా టికెట్లు అమ్ముడు పోయాయి. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా తెలియజేసింది. "విడుదలకు 6 వారాల ముందు యుకె బుకింగ్‌లను తెరిచి, కేవలం 24 గంటల్లో 10కె టికెట్లు విక్రయించి రికార్డులను బద్దలు కొట్టిన తొలి భారతీయ చిత్రం లియో. అని ట్వీట్ చేసింది.

# సైమా వేడుకలకు దుబాయ్ రెడీ...వస్తున్న సినీతారలు




సైమా (సైత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) వేడుకలకు దుబాయ్ నగరం ముస్తాబవుతోంది. ఈ నెల 15, 16వ తేదీల్లో దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఎ ే ది ఽ ∩ ా ఈ వేడుకలు జరగనున్నాయి. కన్నడ, తమిళ్, తెలుగు, మలయాళం సినీ ఇండస్ట్రీలకు చెందిన అద్భుతమైన సినిమాలకు ఈ అవార్డు వేడుకల్లో తగిన గౌరవం దక్కనుంది. సెప్టెంబరు 15న సాయంత్రం 7 గంటల నుంచి ఈ కార్యక్రమం మొదలవుతుంది.

దక్షిణాది సినీ పరిశ్రమకి సంబంధించి 'సైమా' అవార్డ్స్ ఉత్సవాలు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఇక ఈ ఏడాది కూడా సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ సైమా(%ా××పీూ%) 2023 ఉత్సవాలకి ముహూర్తం ఖరారు అయింది. సెప్టెంబర్ 15, 16 తేదీలలో సైమా వేడుకలు నిర్వహించబోతున్నట్టు సైమా చైర్ పర్సన్ బృందాప్రసాద్ వెల్లడించారు. సుమారు 11 ఏళ్ళ ్లగా ఎంతో విజయవంతంగా సైమా వేడుకలు జరుగుతున్నాయని, ఈ ఏడాది జరిగే సైమా ఉత్సవాలకు దుబాయ్ నగరం వేదిక కానుందని ఈ సందర్భంగా బృందాప్రసాద్ తెలియజేశారు. బృందాప్రసాద్ మాట్లాడుతూ.. "సౌత్ ఇండియాలో అనేక సినీ పరిశ్రమలు ఉన్నాయి. ఆ పరిశ్రమలోని సృజనాత్మకతను గుర్తించేందుకు, ప్రతిభను ప్రోత్సహించేందుకు సైమా, నెక్సా కలిసాయి. ఇది చాలా ఆనందం కలిగించే విషయం. ఇకనుంచి ఈ బంధం ఎంతో బలంగా ప్రభావం చూపించాలని ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానా మాట్లాడుతూ.. "సైమా సంస్థ దక్షిణాది సినీ పరిశ్రమను ఒకే తాటిపైకి తెచ్చింది. ఈ వేడుకల్లో నేను భాగం అవడం ఎంతో ఆనందంగా ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన హీరోయిన్ మృణాల్ ఠాకూర్ "అభిమానుల ప్రేమను తను స్వీకరించానని చెబుతూ తన తొలిచిత్రమైన 'సీతారామం' గురించి ప్రస్తావించారు. ఈ సినిమా విడుదలైన వెంటనే తాను సైమాలో భాగం కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. దుబాయ్ లోని డిడబ్ల్యుటీసి వేదికపై జరిగే ఈ వేడుకల్లో పెర్ఫార్మెన్స్ ఇచ్చేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు" చెప్పుకొచ్చారు. ఇక ఈ కార్యక్రమంలో మారుతి సుజుకి ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశాంక్ శ్రీవాస్తవ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కాగా దక్షిణ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అవార్డ్స్ లో సైమా మొదటి స్థానంలో ఉంది. అయితే సైమా వేడుకలు దుబాయ్ లో నిర్వహించడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా పలుసార్లు దుబాయ్ వేదికగా సైమా ఉత్సవాలు జరిగాయి. గత ఏడాది సైమ ఉత్సవాలు అక్టోబర్ నెలలో ఎంతో గ్రాండ్గా నిర్వహించారు. దక్షిణాదికి చెందిన పలువురు అగ్ర నటీనటులు ఈ వేడుకలు పాల్గొని సందడి చేశారు.

ఇక ఈ అవార్డుల ప్రధాన ఉత్సవంలో సుకుమార్ – అల్లు అర్జున్ కాంబినేషన్లో తెరకెక్కిన 'పుష్ప : ది రైజ్' ఎక్కువ అవార్డులను కైవసం చేసుకుని జోరు చూపించింది. ఏకంగా ఆరు విభాగాలలో అవార్డులు గెలుచుకుంది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు క్యాటగిరిలో 'పుష్ప' సినిమాకి సైమా అవార్డ్స్ దక్కడం విశేషం. మరి ఈసారి సైమా 2023 అవార్డ్స్ లో టాలీవుడ్ తరఫున ఏ సినిమాకి ఎక్కువ అవార్డ్స్ దక్కుతాయో చూడాలి. సినీ తారలు చేరే ఈ వేడుకలకు హాజరయ్యే వాళ్లు స్మార్ట్ ఈవెనింగ్ వేర్‌లో రావలసి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్లాటినమ్‌లిస్ట్ ద్వారా కొనుగోలు చేసిన టికెట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. సెకండరీ వెబ్‌సైట్స్‌లో కొనుగోలు చేసిన టికట్లను బ్లాక్ చేస్తారని, పలు దేశాల్లో ఇలా టికెట్లను సెకండ్ హ్యాండ్‌లో అమ్మడం నిషేధం అని హెచ్చరించారు. ఈ వేడుకలకు వచ్చే మూడేళ్లలోపు చిన్నారులకు ఎంట్రీ ఫ్రీ. అయితే 14 ఏళ్లలోపు పిల్లలు ఎక్కడకు వెళ్లాలన్నా పెద్దవాళ్లు తోడు ఉండాల్సిందే

NCC Urban
43 years of Delivering Excellence

# Few flats left for lucky buyers.

All the towers are almost completed.
Getting Ready to move in condition soon.

3380 sft 4 BHK Luxurious flats with all premium facilities at fast developing location.

NCC URBAN ONE
@ NARSINGI CIRCLE

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

Join with 1300+ happy families
Integrated township with gated community



One last special unit of 5 BHK Duplex, just left for the lucky owner @ Gardenia, Gachibowli

NCC Urban Gardenia @ GACHIBOWLI

Toll-Free: 767-100-4000
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: 93907 82244, 99498 33255, 91001 77728


RAGHAVA
Invest in your homeland, sky
for a change.
A ritzy residence. A prized possession.
*Approx – T&C Apply
1,00,000* Sft. Interconnected Sky Island
with 1 km Walking Track*
Highly Coveted Location • Potential Return on Investment • Highest Rental Yield
Effortless Buying Process • Abutting Gachibowli & Financial District
3 Towers · 45 Floors · 4 & 6 BHK
Scan to know more
Reserve your residence now +91 9289 21 21 21
sales@raghava.world www.irisbyraghava.world
Near Malkam Cheruvu, Raidurgam, Hyderabad
IRIS
by RAGHAVA
TSRERA No: P02400005078